# “నేనే” (8:12-59)

ఈ దినాల్లో తరచుగా వస్తున్న మాటను నేను ఇటీవలే గుర్తించాను. ఈ మాటకు పలు అర్థాలుంటాయని నేను భావిస్తున్నాను. అయితే, సంభాషణను అంతం చేయడానికి ప్రాథమికంగా అది ఉపయోగింపబడుతున్నట్టు కన్పిస్తుంది. మొదటిగా, అది యువకుల చేతనే ఉపయోగింపబడుతుందనుకున్నాను. అయితే అన్ని తరాలవారి నోట అది రావడం నేను విన్నాను. ఎక్కువగా, “ఇంకా ఎంత మాట్లాడుకున్న లాభం లేదు” అన్నట్టు అది ఉపయోగింపబడుతుంది. ఆ మాటేదంటే “ఏమైనా” లేక “ఏదైనను.”

“నీవు యిది చేయాలి!” అని తండ్రి తన బిడ్డతో చెప్పినప్పుడు, ఆ బిడ్డ తండ్రికి “ఏమైనా” అని బదులిస్తుంది. “మంచి పని చేయుమని” ఒక యువతి తన స్నేహితురాలను ప్రోత్సహించినప్పుడు, “ఏదైనను” అని బదులిస్తుంది. ఇద్దరు పెద్దవారు రాజకీయాలను గూర్చి మాట్లాడుకొంటూ, వారిలో ఒకడు చాలుననుకొని, తన భుజాలు ఎగురవేస్తూ, “ఏదైనను” అని అంటాడు.

ముఖ్యమైన దశలో, “ఏదైనా” అని అంటే, సత్యం జనులకు అవసరం లేదు అని భావమిస్తుంది. సత్యం విషయంలో నీ భావన నీవు కలిగియుండవచ్చునని యిది తెలియజేస్తుంది. మరియు మనం యిద్దరం సమానంగా రైటే అనే తలంపును అది కలిగిస్తుంది. 1990ల్లో అమెరికాలో “ఏదైనను” అనేది ఎక్కువగా నాగరికత సంబంధమైన భ్రాంతిగా ఉండేది; దేశం ఆలోచిస్తున్న ఒకే మాట సూచనగా ఉండేది. నేను ఈ పదానికి కట్టే విలువను గూర్చి నీవు ఏమనుకుంటావ్? “ఏదైనను” అని నీవు చెప్పడం నేను విన్నానా?

మన లేఖన భాగం 8:12-59లో, “ఏదైనను” అనే తత్వాన్ని క్రీస్తు పోటీపడమన్నాడు. ఆయన సందేశం గంభీరంగా ఉంది, ఆయన చెప్పుకున్న వాటిని అలక్ష్యం చేయ వీలుపడదు. చివరిలో, సంతోషంతో “అవును!” అని లేదా విచారకరంగా “లేదు!” అని గాని నీవు జవాబు యివ్వవచ్చు – అయినా “ఏదైనా” అని జవాబు యిచ్చేలా ఆయన నిన్ను వదలిపెట్టడు.

## “నేనే” అనే ప్రయోగం

“నేను లోకమునకు వెలుగైయున్నానని” యేసు ప్రకటించుకున్నాడు (8:12). “లోకమునకు వెలుగు” అనే ప్రయోగం మీద చదివేవారు తమ దృష్టిని కేంద్రీకరింప జూచినా, అది ఆయన ప్రతిపాదనలో భాగమైయున్నా, ప్రభువైన యేసు తెలియజేసే ముఖ్యమైన విషయం “నేను” అనే పదంలో కన్పిస్తుంది. ఆ చిన్న ప్రయోగానికి పాత నిబంధనలో ఎక్కువైన పూర్వ గాథ ఉంది. మరియు ప్రభువు యొక్క మొదటి శతాబ్దపు

శ్రోతలైన యూదులకు అది ఆయన చేసిన ప్రతిపాదనల్లో బహు వివాదాస్పదమైన ప్రతిపాదనగా ఉండింది. “నేను దేవుడను” అని ఆయన చెప్పుకొన్నట్టు వారికది విన్పించింది. యోహాను సువార్త సందర్భంలో అదే ఆయన చెప్పుకొంటుంది!

“నేను” అనేది పాత నిబంధనలో దేవుడు తన్ను గూర్చి చెప్పుకొన్న విధానమైయుంది. మండుచున్న పొదలో దేవుడు మోషేను సంధించినప్పుడు, ఆయన పేరును మోషే అడిగాడు “ఉన్నవాడను అను వాడనై యున్నాను” అని అతడు తెలుపబడ్డాడు (నిర్గమ. 3:14). తరువాత, మోషే గీతములో దేవుడు యిలా ప్రకటించుకున్నాడు,

> ఇదిగో నేను నేనే దేవుడను
> నేను తప్ప వేరొక దేవుడు లేడు
> మృతినొందించువాడను బ్రదికించువాడను నేనే …
> (ద్వితీయో. 32:39).

కొన్ని శతాబ్దాల అనంతరం, ప్రవక్తయైన యెషయా యిలా వ్రాశాడు:

> మీరు తెలిసికొని నన్ను నమ్మి నేనే ఆయనని గ్రహించునట్లు మీరును నేను ఏర్పరచుకొనిన నా సేవకుడును నాకు సాక్షులు. నాకు ముందుగా ఏ దేవుడును నిర్మింపబడలేదు నా తరువాత ఏ దేవుడు నుండడు (యెషయా 43:10).

తత్ ఫలితంగా, “నేనే” అనేది పరిశుద్ధమైన భాషగాను, దానిని యితరులకు వినియోగించడం దేవ దూషణగాను భావించబడింది!

## “నేనే”యని యేసు అంటున్నాడు

యోహాను 8లో కథ కొనసాగుతూ ఉండగా, “నేనే” అనే మాటను (గ్రీకులోని రెండు పదాలను: *ego eimi*) యేసు తనకు ఉపయోగించుకొన నారంభించాడు:

> నేను లోకమునకు వెలుగును (8:12).
>
> నన్ను గూర్చి నేను సాక్ష్యము చెప్పుకొనువాడను (8:18).
>
> నేను పైనుండువాడను (8:23).
>
> నేను ఈ లోక సంబంధుడను కాను (8:23).

ఈ భాషను ఆయన ఉపయోగించిన ప్రతిసారి, వింటున్న ప్రజలు బాధతో కొంకర్లు పోయేవారు. ఆయన దేవుడనని చెప్పుకొనకుండ దైవికపు భాషను యేసు ఉపయోగించు కున్నాడు. అంతకంటె ఎక్కువగా యేసు ఏమియు చెప్పుకొనక పోయినట్టయితే, ఆలాటి భాషను ఉపయోగించుకొనడంలో ఆయన భావమేమో మనకు తెలిసియుండేది కాదు. యేసు తన్నుగూర్చి చెప్పుకున్న సంగతులను వివరించాడు గనుక మనం ఆశ్చర్యపడనక్కర లేదు.

యూదా మత నాయకులతో ఆయనకు జరిగిన ప్రతిస్పందనలో "నేనే" అని ఉద్రేకం కలిగించెడి పదాన్ని యేసు ముమ్మారు ఉపయోగించాడు. నేడు మనకు తెలిసినట్టే, తాను దేవుని కుమారుడనని యేసు తన్నుగూర్చి చెప్పుకొంటున్నట్టు ఆనాటి ప్రజలు ఎరిగారు. "కాగా మీ పాపములలోనేయుండి మీరు చనిపోవుదురని మీతో చెప్పితిని. నేను ఆయననని మీరు విశ్వసించనియెడల మీరు మీ పాపములోనేయుండి చనిపోవుదురని వారితో చెప్పెను" (8:24).

గందరగోళం వెంటాడింది. "నీవెవరవు?" అని యూదులు మరలా అడిగారు (8:25). "మీరు – మనుష్య కుమారుని పైకెత్తినప్పుడు నేనే *[ego eimi]* ఆయననినియు, నా అంతట నేనే యేమియుచేయక, తండ్రి నాకు నేర్పినట్టు ఈ సంగతులు మాటలాడు చున్నాననియు మీరు గ్రహించెదరు" (8:28).

ఈ సంభాషణను యోహాను దాఖలు చేస్తుండగా, "తనయందు విశ్వాసముంచిన యూదులతో" ఆయన ఈ సంగతులు మాట్లాడుతున్నట్టు సూచింపబడింది (8:31)! తాము అబ్రాహాము సంతానమని, తామెన్నడు ఎవరికిని దాసులైయుండలేదని, గనుక యేసు అనుగ్రహించే స్వాతంత్ర్యం తమకు అక్కరలేదని వారు నిగ్గదీశారు. వారు తనను చంప వెదకుతున్నారని ప్రభువు వారిమీద నెపము చెప్పగా, ఆయనకు దయ్యం పట్టినదని వారన్నారు (8:48). వారాయనకు ఎక్కువ ద్వేషం వహించి, తాము అబ్రాహాము పిల్లలైయున్నట్టు మరల చెప్పుకున్నారు. తన దినమును అబ్రాహాము చూడగోరినట్టున్నూ ఆయన వారితో అన్నాడు. అబ్రాహాము ఎన్నో శతాబ్దాల క్రిందటనే చనిపోగా, యిది ఎలా సాధ్యమై ఉంటుంది? అని వారు ఆశ్చర్యపోయారు. అందుకు యేసు – "అబ్రాహాము పుట్టకమునుపే నేను *[ego eimi]* ఉన్నానని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను" (8:58).

ఇది వారు సహించగలిగిన దానికంటె మీరిపోయింది! లేవీ. 24:16 ననుసరించి, వారు రాళ్లు చేతపట్టారు రాళ్లతో కొట్టజూశారు. అయితే, యేసు తప్పించుకొని దేవాలయంలోనుండి వెళ్లిపోయాడు. ఆయన చెప్పిన దానిలోని ప్రాముఖ్యతను ప్రతి ఒక్కడు గ్రహించాడు; ఆయన దేవునితో ఉన్నట్టును, దేవుని కుమారుడై ఉన్నట్టును, దేవుడైయున్నట్టును ఆయన ధైర్యంగా చెప్పుకున్నాడు!

## నేడు యేసు చెప్పకొనేది

యేసును గూర్చి నేడు మనం ఏమనుకోవాలి? యేసు జీవించాడని, ఆయన మంచివాడని అనేకులు అంగీకరిస్తారు, కాని ఆయన నిజంగా దేవుని కుమారుడై ఉన్నట్టు అనేక మంది అంగీకరించడానికి యిష్టపడడం లేదు. ఇలాంటి ఆలోచనను అసంబద్ధ మైనదిగా యేసు ఎంచాడు. ఆయన కేవలం ఒక మంచి మనుష్యుడని చెప్పుకోలేదు సుమీ. "నేనే" అని ఆయన చెప్పుకున్నాడు. ఆయన ఒక గొప్ప తాత్వికుడైనట్టు చెప్పుకొనలేదు, కాని తండ్రియొద్దకు తానే మార్గమైయున్నట్టు చెప్పుకొన్నాడు. దేవుని విషయమై ప్రత్యేకమైన అవలోకనం కలిగియున్నట్టు ఆయన బోధించలేదు; తండ్రితో

తానుకూడా ఒకడైయున్నట్టు ఆయన చెప్పుకున్నాడు. ఆయన నిర్భయంగా ప్రకటించిన విషయం, ఆయనను గుర్తించడమో, లేక నిరాకరించడమో చేయడానికి మనలను ప్రభావితం చేస్తుంది. ప్రభువైన యేసు వద్దకు వచ్చేసరికి "ఏదైనా" అనే భావన లేదు. ఈ విషయంలో, యేసు "మంచి మనిషి" అని నేడు మాట్లాడేవారికంటె ఆనాడు కోపోద్రేకులై తమ చేతులలో రాళ్లు పట్టుకొని ఉండిన యూదా మత నాయకులకు యేసు చెప్పే విషయం అర్థమయ్యింది.

దీనిని గూర్చి జోష్ మెక్ డోవెల్ యిలా రాశాడు,

> ఆయనను గూర్చి స్త్రీ పురుషులు ఏమని విశ్వసిస్తున్నారో అది యేసుకు ప్రాముఖ్యమై ఉంటుంది. ఆయన చెప్పిన దానిని చెప్పి, తన్ను గూర్చి ఆయన ఏమని చెప్పుకున్నాడో దానిని అలాగే చెప్పేవాడు ఆయన మంచి నీతిగల మనిషియనిగాని లేక ప్రవక్త అనిగాని అనడు. ఒక వ్యక్తికి ఆలాటి వేరు మార్గం తెరువబడలేదు, మరియు యేసు అలా ఎన్నడు ఉండ దలచుకోలేదు.[1]

అనేక సంవత్సరాలకు ముందు, సి. ఎస్. లూయిస్ అలాటి తీర్మానానికే వచ్చి చేరుకున్నాడు:

> ఆయనను గూర్చి తరచుగా జనులు చెప్పుతున్న అవివేకపు మాటలు పలుకకుండ నేను జనులను అరికట్ట ప్రయత్నిస్తున్నాను: "యేసు గొప్ప నైతిక బోధకుడై ఉన్నట్టు నేను అంగీకరిస్తాను, కాని ఆయనను దేవునిగా నేను అంగీకరించలేను" అని మనం చెప్పకూడని విషయం యిదొకటి. ఒక మనిషి కేవలం మనిషియే అయ్యుండి, యేసు చెప్పిన సంగతుల వంటి సంగతులు చెప్పినవాడు ఒక గొప్ప నైతిక బోధకుడై ఉండడు. అతడు పిచ్చివాడైనా అయ్యుండాలి ... లేదా నరకం యొక్క అపవాదియైనా అయ్యుండాలి. అవివేకిగా నీవు ఆయనను మూసివేయవచ్చు (చెరయందుంచవచ్చు) తనపై ఉమ్మి వేయవచ్చు, దయ్యమువలె ఆయనను చంపవచ్చు; లేదా ఆయన పాదముల మీద పడి ప్రభువా, దేవా అని ఆయనను పిలువవచ్చు. అయితే ఆయన గొప్ప మానవ బోధకుడనే ఏ నిరర్థకమైన ఆదరణ చూపవద్దు. అలాటి దాన్ని ఆయన మనకు విడిచిపెట్టలేదు. ఆయన అలా ఉద్దేశింపనూ లేదు.[2]

ప్రభువైన యేసు తన పక్షమందు ధైర్యంగా చెప్పుకున్నవాటిని హోమర్ హెయిలీ యిలా శ్రేష్ఠంగా సంగ్రహం చేశాడు: "తాను ఏమైయున్నట్టు చెప్పుకున్నాడో ఆయన అదే అయ్యుండకపోతే, ఆయన వంచకుడు (మోసం చేయుటకై నటించినవాడు), దేవ దూషకుడు, వేషధారి, మోసగాడు మరియు అబద్ధికుడునై ఉండాలి."[3]

## ముగింపు

నేడు మనకు దీనియంతటి అర్థమేమి? మొదటిగా, క్రైస్తవ విశ్వాసమునందు పెరిగిన, మన ఆత్మ సంబంధమైన పురోగతికి, "యేసు ఒక మంచి వ్యక్తి" అనే ప్రయోగాన్ని దాటి వెళ్లవలసిందిగా ప్రభావితం చేస్తుంది. నా పిల్లలు ఎదుగుతున్నప్పుడు, బాధింపబడిన వారిపట్లను, పిల్లలపట్లను ప్రభువు చూపిన దయను కనికరమును వారి మనస్సులో నాటుటకు ప్రయత్నించాను. యేసును గూర్చి ఆలాటి రూప చిత్రం ఏర్పరచడం మంచిదే.

అయినా, యేసు రూప చిత్రం విషయంలో దానిని అధిగమించి నా పిల్లలు ఎన్నడూ ఎదుగకపోతే, యేసు కేవలం సాధువైనవాడు మాత్రమే గాక, ధైర్యశాలి విధేయతను కోరువాడు కూడా అన్న సంగతిని వారు ఎన్నడూ గుర్తించకపోతే, వారి విశ్వాసము పరిపక్వమవ్వడంలో తప్పిపోతుంది. యేసు "నేనే" అని చెప్పుకున్నాడు. పూర్వం చెప్పినట్లు "యేసు అందరికి ప్రభువు అయినా అయ్యుండాలి లేక ఆయన ప్రభువే కాక ఉండాలి!"

నిద్రబోతూ, నిర్విచారంగా ఉన్న క్రైస్తవులను యోహాను 8లోని యేసు యొక్క ఎదుర్కోలు ముఖం మీద ఫెళ్లున కొట్టినట్టుంది. తన్ను గూర్చి ఏమి చెప్పుకున్నాడో ఆయన ఆయనయేనా? ఆయన ఆయన కానట్టయితే, మనం యింకా ఎందుకు "సంఘానికి వెళ్లాలి?" ఆయన ఆయనయే అయ్యుంటే, ప్రభువైన యేసుకంటె జీవితంలో మరేదీ ముఖ్యమయ్యింది కాదని మనం ఎందుకు జీవించుతూ పని చేస్తూ ఉండడం లేదు?

ఒక స్త్రీ గాని పురుషుడు గాని కేవలం ఆరాధనకు వచ్చి వెళ్లుతూ సోమవారంనుండి శనివారంవరకు క్రైస్తవ జీవితాన్ని జీవించనట్లయితే, యేసుతో యిలా కలిసికొనడం ఒక నిర్ణయానికి రావడానికే పిలుస్తుంది. మనలో ప్రతి ఒక్కరు విశ్వాస పక్షాన నిలువాలి లేకపోతే అవిశ్వాస పక్షాన నిలువాలి.

యేసును గూర్చి నీ అభిప్రాయమేమి? ఆయన దేవ దూషకుడా? ఆయన అబద్ధికుడా? ఆయన పిచ్చివాడా? ఆయన ప్రభువా? నీవు తీర్మానించుకోవలసియుంది. "ఏదైనా" అని చెప్పడానికి వీలులేదు!

---

సూచనలు

[1]Josh McDowell, *More Than a Carpenter* (Wheaton, Ill.: Living Books, 1977), 25. [2]C. S. Lewis, *Mere Christianity* (New York: Macmillan Co., 1943), 55-56. [3]Homer Hailey, *That You May Believe* (Grand Rapids, Mich.: Baker Book House, 1973), 25.